ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 10.09.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలోనే అత్యంత వేగంగా ఆర్థికాభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రానికి అదనపు ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - 16వ ఆర్థిక సంఘానికి విజ్ఞప్తి చేశారు.

2. 16వ కేంద్ర ఆర్థిక సంఘం – తెలంగాణలో పట్టణాభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం చేపట్టిన ప్రణాళిక పట్ల కమిషన్ సంతృప్తి వ్యక్తం చేసింది. రుణ పునర్మిణం లేదా అదనపు సహాయం అందించడంపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనను పరిశీలిస్తుందని కమిషన్ హామి ఇచ్చింది.

3. రాష్ట్రంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లో పనిచేస్తున్న పారిశుధ్యం , పేషెంట్ కేర్ , సెక్యూరిటీ సిబ్బందికి - పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని బిఆర్ఎస్ శాసనసభ్యుడు, మాజీ మంత్రి హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

4. అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని - అసెంబ్లీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ - పీఏసీ చైర్మన్‌గా నియమించ డం పట్ల బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి తప్పు పట్టారు.

<u>**FC:**</u>

దేశంలోనే అత్యంత వేగంగా ఆర్థికాభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రానికి అదనపు ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - 16వ ఆర్థిక సంఘానికి విజ్ఞప్తి చేశారు.

బలమైన పునాదులు ,  చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ... ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని వివరించారు. భారీ రుణ భారం తెలంగాణకు సవాల్ గా మారిందన్నారు. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం 6.85 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుందన్నారు. ఈ నేపథ్యంలోనే రుణాల సమస్యను పరిష్కరించేందుకు తగిన సహాయం,  మద్దతు ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు.  హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో 16వ ఆర్థిక సంఘం సమావేశం జరిగింది. రాష్ట్ర ఆదాయంలో గణనీయమైన భాగాన్ని గత 10 ఏళ్లలో తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించేందుకు వినియోగిస్తున్నట్లు ముఖ్యమంత్రి కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్రాలకు కేంద్రం ఇచ్చే నిధులను 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని కమిషన్‌ను  రేవంత్ రెడ్డి  డిమాండ్ చేశారు. ప్రస్తుత సవాళ్లను అధిగమించేందుకు కమిషన్ సిఫార్సులు దోహదపడతాయని ముఖ్యమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.

**MSL**

**PANAGARIYA:**

రుణం లేదా అదనపు సహాయం  అందించడంపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనను కమిషన్ అధ్యయనం చేస్తుందని  16వ కేంద్ర ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా తెలిపారు. పట్టణాభివృద్ధికి సంబంధించిన రాష్ట్ర ప్రణాళిక పట్ల కమిషన్ సంతృప్తి చెందినట్లు ఆ యన చెప్పారు. కమిషన్ – రాష్ట్రంలో  పర్యటించి, పన్నుల కేటాయింపు , పట్టణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు, విపత్తు సహాయ నిధి , తదితర అంశాలపై సంప్రదింపులు జరిపింద ని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను ,  అన్ని  ఇతర  అంశాలను రాష్ట్ర ప్రభుత్వం తమకు వివరించిందని పనగారియా తెలిపారు. సెస్  ,  సర్ చార్జీల్లో వాటా ఇవ్వాలని రాష్ట్రాన్ని కోరినట్లు ఆయన తెలియజేశారు. కమిషన్ సిఫార్సులు చేసే సమయంలో రాష్ట్రాలు చేసే  అన్ని  సూచనలను పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**MSM/MSL**

**బండి సంజయ్**

కరీంనగర్ – హసన్ పర్తి కొత్త రైల్వే లేన్ ప్రాజెక్టు పూర్తి నివేదిక (డీపీఆర్) సిద్ధమైనందున నిర్మాణ పనులకు అనుమతి ఇవ్వాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరారు. ఢిల్లీలో అశ్వినీ వైష్ణవ్ ను కలిసిన బండి సంజయ్ ఈ మేరకు లేఖను అందజేశారు. కొత్త రైల్వే లేన్ నిర్మాణం పూర్తయితే కరీంనగర్ జిల్లా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని , కరీంనగర్ – వరంగల్ మధ్య వాణిజ్య కనెక్టివిటీ పెరిగి ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఉప్పల్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు నిధులను వెంటనే మంజూరు చేయాలని కూడా బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు.

పిటిసి, కరీంనగర్

**<u>TVVP:</u>**

తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని వివిధ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పారిశుధ్యం , పేషెంట్ కేర్, సెక్యూరిటీ కాంట్రాక్ట్ సిబ్బందికి - పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని - మాజీ ఆరోగ్య మంత్రి, సీనియర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఈరోజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సిబ్బందికి గత ఆరు నెలలుగా జీతాలు చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు . ఆసుపత్రి సిబ్బంది కొనసాగి స్తున్న నిరసనలపై హరీశ్ రావు స్పందిస్తూ.. ఆరోగ్య సిబ్బందిపై కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని విమర్శించారు.

**PN**

**<u>ADD TVVP:</u>**

ఇదిలా ఉండగా , తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ప్రభుత్వ వైద్య సదుపాయ సేవలందిస్తున్న దాదాపు 4 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు గత ఆరు నెలలుగా ప్రభుత్వం జీతాలు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ - హైదరాబాద్‌లోని కోటి జిల్లాతో సహా అన్ని జిల్లాల్లోని విధాన పరిషత్ ఆసుపత్రిలో నిరసన తెలి పి, గంట పాటు విధుల ను బహిష్కరించారు. ప్రభుత్వం - ఆస్పత్రి బిల్లులు చెల్లించకపోవడంతో, తెలంగాణ వైద్య విధాన పరిషత్

ఆసుపత్రుల్లో పని చేస్తున్న - కాంట్రాక్ట్ కార్మికులకు ఫిబ్రవరి నుంచి జీతాలు అందడం లేదని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ పేర్కొంది.

**PN**

**CP:**

హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఈరోజు గ ణేశ్, మిలాద్ ఉన్ నబీ ఉత్సవాల భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఖైరతాబాద్ గణేష్ వద్ద ప్రార్థనలు చేసిన అనంతరం మాట్లాడుతూ ఆనంద్ ... గత సంవత్సరం మాదిరిగానే కార్యక్రమాలను నిర్వహించాలని, మధ్యాహ్నంలోగా హుస్సేన్ సాగర్‌లో గణేశ్ నిమజ్జనం పూర్తి చేయాలని - ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు. త్వరితగతిన ప్రక్రియను పూర్తి చేసి ఇతర విగ్రహాల నిమజ్జనానికి వీలు కల్పిస్తామని నిర్వాహకులు హామీ ఇచ్చారు. అనంతరం సౌత్ జోన్ డీసీపీ కార్యాలయానికి వెళ్లిన కమిషనర్ - ఎల్ అండ్ ఓ , ట్రాఫిక్, టాస్క్ ఫోర్స్ , స్పెషల్ బ్రాంచ్ అధికారులందరినీ కలిశారు. రాబోయే విగ్రహాల ఊరేగింపులు , మిలాద్-ఉన్-నబీ ఉత్సవాల సన్నాహకాలపై ఆయన వివరంగా చర్చించారు.

**PN**

**ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్**

కామారెడ్డి జిల్లాలోని అన్ని గ్రామాలలో పౌర హక్కుల దినాన్ని ప్రతీ నెలా నిర్వహించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ టక్కి వెంకటయ్య కోరారు. భూ వివాదాలు , దాడులపై కమిటీ సభ్యులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంకటయ్య ... గ్రామాల్లోని ప్రజలకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అవగాహన కల్పించాలని, ప్రతీ మాసం చివరి రోజున సివిల్ రైట్స్ డే తప్పని సరిగా నిర్వహించాలని అన్నారు.

పిటిసి, కామారెడ్డి

**BJP:**

అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని అసెంబ్లీ ఆదాయం, వ్యయాల కమిటి (పీఏసీ) చైర్మన్‌గా నియమించ డం పట్ల బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి విమర్శించారు. ఈరోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహేశ్వర్‌రెడ్డి... పీఏసీ చైర్మన్ పదవిని - ప్రతిపక్ష పార్టీకి ఇవ్వడం చాలా కాలంగా ఆనవాయితీగా వస్తున్నదని , ఆ సంప్రదాయాన్ని కాదని, కాంగ్రెస్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. ప్రతిపక్షం నుంచి అధికార పార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యేను పీఏసీ చైర్మన్‌గా కాంగ్రెస్ ఎలా నియమించిందని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి , పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధమైన చర్యగా దీనిని అభివర్ణించారు. ముఖ్యమంత్రి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని , నిబంధనలు, సంప్రదాయాలను ఉల్లంఘిస్తున్నారని మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు.

**SHANKAR**

**AP-RAINS:**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు , వరదల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటి వరకు 46 మంది మరణించగా, 1 లక్ష 96 వేల 100 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. ఒక్క ఎన్టీఆర్ జిల్లాలోనే 36 మంది , గుంటూరు జిల్లాలో ఏడుగురు , ఏలూరు జిల్లాలో ఇద్దరు , పల్నాడు జిల్లాలో ఒకరు మృతి చెందారు. వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయని , 2 లక్షల 40 వేల 272 మంది రైతులు నష్టపోయారని ఒక ప్రకటనలో తెలిపా రు. 19 వేల 686 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి, 30 వేల 877 మంది రైతులు నష్టపోయారు. భారీ వరదల కారణంగా నాలుగు వేల కిలోమీటర్ల పొడవున రోడ్లు దెబ్బతిన్నాయి . 70 రోడ్లు అభివృద్ధి చేశారు. భారీ వర్షాలు , వరదల కారణంగా రాష్ట్రంలో 6.4 లక్షల మంది ప్రజలు ప్రభావితమయ్యారు. వారి కోసం 246 సహాయ శిబిరాలను ఏర్పాటు చేశారు.

**PN**